బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, అన్ని వర్గాల ప్రజలకు భారత రాజ్యాంగాన్ని రచించి హక్కులు కల్పించిన భారత రత్న డా. బి.ఆర్.అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకుని ఆయన ఆశయాలను పాటించి ప్రతీ ఒక్కరూ ముందుకు సాగాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, హోంశాఖా మంత్రి నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు.

శనివారంనాడు స్థానిక అంబేద్కర్ భవన్‌లో సాంఘిక సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన డా. బి.ఆర్.అంబేద్కర్ 127 జయంతోత్సవ సభలో ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప , శాసన మండలి ఉపాధ్యక్షులు రెడ్డి సుబ్రహ్మణ్యం, సిటీ శాసన సభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు, మేయర్ సుంకర పావని తిరుమల కుమార్, జిల్లాకలక్టర్ కార్తికేయ మిశ్రా, జాయింట్ కలక్టర్ ఎ.మల్లిఖార్జున, దళిత నాయకులు, దళిత సంఘాలు, తదితరులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా అంబేద్కర్ భవన్‌లో జరిగిన సభను జ్యోతి ప్రజ్వలన గావించి అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ డా.బి.ఆర్.అంబేద్కర్ నిమ్న జాతుల సంక్షేమానికి ఎంతగానో కృషి చేసారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మన రాజధాని అమరావతిలో బాబా సాహెబ్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని 20 ఎకరాల స్థలంలో ఏర్పాటు చేయడానికి శంఖుస్థాపన చేసారని ఉపముఖ్యమంత్రి తెలిపారు. అంబేద్కర్ ఎంతో ఉన్నత విద్యనభ్యసించి దళితుల అభ్యున్నతికి శ్రమించారని దేశంలోనే కాకుండా యావత్ ప్రపంచంలోనే ఎవరికీ లేని ఘనమైన నివాళి ఆ మహాత్మునికి దక్కిందని ఉపముఖ్యమంత్రి కొనియాడారు. బరోడా మహా రాజు ఆర్థిక సహాయంతో ఇతర దేశాలకు వెళ్ళి ఉన్నత విద్యనభ్యసించి రాజ్యాంగాన్ని నిర్మించి ప్రజలందరిసంక్షేమానికి కృషి చేసారన్నారు . ఈ జిల్లాలో అంబేద్కర్‌వాదులు బాగా చదువుకున్న వారున్నారని వారు దళితుకలను చైతన్య చేస్తున్నారన్నారు. భారత రాజ్యాంగాన్ని కేంద్ర , రాష్ట్రప్రభుత్వాలు తూ. చ. తప్పకుండా అమలు చేస్తున్నాయన్నారు. జిఎంసి బాలయోగి రాజ్యంగంలోని చట్టాల అమలు వలన స్పీకరుగా ఎది గి దేశానికి సేవలందజేసారన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకుని గతంలో స్వర్గీయ ఎన్‌టి రామారావు తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేయడం ద్వారా రాజ్యాంగం కల్పించిన హక్కులను పేద వర్గాలకు అమలు చేశారన్నారు. ఎస్‌సి వర్గాల అభ్యున్నతికి విద్యను ప్రోత్సహించడానికి రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేసారని వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బలోపేతం చేసారని ఈ సంవత్సరం 67 రెసిడెన్షియల్ పాఠశాలలను మంజూరు చేశారని ఆయన తెలిపారు. అంబేద్కర్ విద్యోన్నతి పథకం ప్రవేశపెట్టి విదేశాలలో యువత ఉన్నత విద్యను అభ్యసించడానికి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, కాపు విద్యార్థులు 600 - 700 మంది వరకు, ఈ పథకాన్ని వినియోగించుచున్నారని, అలాగే ఎస్‌సి వర్గాతు చెందిన యువత 100 మంది ఈ పథకాన్ని అందుకున్నారని ,ఇంకా ఎక్కువ మంది దీనిని అందుకోవాలని ఆకాంక్షను వ్యక్తం చేసారు.

శాసన మండలి ఉపాధ్యక్షులు రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ డా.బి.ఆర్.అంబేద్కర్ దళిత జాతుల వైతాళికుడు అని, భారతరాజ్యాంగాన్ని రచించడానికి అంబేద్కర్‌ని మాత్రమే ఎంచుకున్నారన్నారు. దళిత ,నిమ్న జాతుల సంక్షేమానికి గౌతమ బుద్ధుడు, జ్యోతిరావు ఫూలేలను గురువులుగా ఎంచుకుని, వారి ఆలోచనలను అమలు చేసి, అంబేద్కర్ రాజ్యాంగ రచనను చేశారన్నారు. అంబేద్కర్ ఆశయాలు, ఆలోచనలతో ప్రతీఒక్కరూ అభివృద్ధి చెందాలని, దళితుల హక్కుల కొరకు పోరాడిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్‌అని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగాలంటే ప్రజలు సంఘాలుగా, సంఘ నాయకులుగా ఏర్పడి ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. నగర మేయర్ సుంకర పావని తిరుమల కుమార్ మాట్లాడుతూ డా. బిఆర్ అంబేద్కర్ కల్పించిన హక్కుల వలనే మహిళలకు రాజకీయాలలో, చట్టసభలలో, అన్ని రంగాలలో హక్కులు కల్పించబడ్డాయన్నారు . సభకు అధ్యక్షత వహించిన కాకినాడ సిటీ శాసన సభ్యులు వనమాడి

వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బి.ఆర్.అంబేద్కర్ దళితుల సంక్షేమానికి రిజర్వేషన్లు కల్పించడమే కాకుండా భారత రాజ్యాంగాన్ని రూపొందించి, అన్ని వర్గాల ప్రజలకు దూర దృష్టితో హక్కులు కల్పించారన్నారు. నేటి తరం అంబేద్కర్‌ను భగవంతునిలా స్మరించుకోవాలని అన్నారు. రాష్ట్రంలో ఎన్.టి.రామారావు అంబేద్కర్ స్ఫూర్తితో రాజకీయాలలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని, ఆయన ఆశయాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధుల ద్వారా ప్రత్యేక ప్యాకేజీల ద్వారా లబ్దిని అందజేసారని,ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు, మంచినీరు విద్యుత్ వంటి అనేక మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా మాట్లాడుతూ డా.బి.ఆర్.అంబేద్కర్ ప్రపంచ మేధావని, భారత రాజ్యాంగాన్ని రచించి, ప్రతీ ఒక్కరికీ హక్కులు కల్పించిన అంబేద్కర్ జయంతి వేడుకలు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ప్రతీ గ్రామం, మండలంలోని నిర్వహిస్తున్నారని అన్నారు. దళిత కుటుంబంలో పుట్టి దళితుల సంక్షేమానికి దశ, దిశా నిర్దేశాన్ని చూపించిన మహోన్నతవ్యక్తని అన్నారు. దళితుల సంక్షేమానికి జిల్లాలో గత సంవత్సరం 40 కోట్లు బ్యాంక్ లింకేజి ద్వారా రుణాలందించడం జరిగిందని, ఈ ఆర్థిక సంవత్సరంలో 137 కోట్లు బ్యాంక్ లింకేజి ద్వారా రుణాలందించడం జరుగుతుందన్నారు. కౌశల్ గోదావరి ద్వారా ఎస్‌సి, ఎస్‌టిలు కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగావకాశాలు కల్పించడం జరుగుతున్నదని, ఇప్పటికే 700 మంది యువతకు ఉద్యోగ అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఎస్‌సి, ఎస్‌టి వర్గాల కు ప్రభుత్వం కల్పించిన పథకాలన్నిటినీ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్‌సి, ఎస్‌టి వర్గాలకు చెందిన వివిధ పథకాల ద్వారా 11.24 కోట్లు రుణాలను, ఉపకరణాలను, ట్రాక్టర్లు, ఇతర పంపిణీలను ఉపముఖ్యమంత్రి చినరాజప్ప చేతుల మీదుగా పంపిణీ చేశారు.

అంతకు ముందు కాకినాడ ఇంద్రదపాలెం బ్రిడ్జ్ వద్ద గల డా.బి.ఆర్.అంబేద్కర్ నిలువెత్తు విగ్రహానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప , శాసన మండలి ఉపాధ్యక్షులు రెడ్డి సుబ్రహ్మణ్యం, కాకినాడ సిటీ శాసన సభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు(కొండబాబు), నగర మేయర్ సుంకర పావని తిరుమల కుమార్, జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా, జాయింట్ కలక్టర్ డా. ఎ.మల్లిఖార్జున పూలమాలలు వేసి నివాళులర్పించారు. దళిత నాయకులు, దళిత సంఘాలు, అధిక సంఖ్యలో దళితులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలక్టర్ డా.మల్లిఖార్జున, జేసి-2 జె.రాధాకృష్ణమూర్తి, డిఆర్‌ఓ ఎస్‌వివిఎస్ సుబ్బలక్ష్మి, సాంఘుక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శోభారాణి, సమాచార శాఖ డిడి ఎం.ఫ్రాన్సిస్, డా.పవన్ కుమార్, భూపతి సిద్ధార్థకుమార్, డా.వలియా సాహెబ్, డిఆర్‌డిఏ పిడి ఎస్.మల్లిబాబు, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి కె.డేవిడ్‌రాజు, సిపిఓ కెవికె రత్నబాబు, బిసి కార్పొరేషన్ ఇడి ఎం.జ్యోతి, జిల్లా ఉపాధి అధికారిణి ఇ.వసంతలక్ష్మి, వార్డు కార్పొరేటర్ ఎం.నాగ సూర్య దీపిక, బోడపాటి కాంతం, దళిత నాయకులు గుడాల కృష్ణ, కళ్యాణం కోటేశ్వరరావు, డా. సుబ్బారావు, పలివెల సత్యన్నారాయణ, బూరుగ ఆశీర్వాదం, ఆకుమర్తి చిన్న, నక్కా చిట్టిబాబు, కొండేపూడి సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.